# 16

# విశ్వాసము నిమిత్తము పోరాడుడి (యూదా 3-25)

ప్రతి క్రైస్తవుడు సంఘములో తలెత్తు అభిప్రాయ భేదాలను, అపార్థములను సంబాళించుకొనే ఒక మార్గమును వృద్ధి చేసుకోవాలి. ఇట్టిది ప్రత్యేకముగా ఎక్కువ సమయాన్ని మరియు శక్తిని క్రీస్తుకొరకు సమర్పించుకొన్నటువంటి సువార్తికుల మరియు బోధకుల విషయంలో నిజము. సంఘ సమస్యలోని మంచి చెడులను సరితూచు మార్గము వైపునకు యూదా మాటలు మనలను పురికొల్పును.

## దేవుని తిరస్కరించువారి పై ఆయన తీర్పు (3-7 వచనాలు)

యూదా తన పత్రిక చదువువారితో రక్షణ సందేశమును పంచుకొనవలెనని అనుకొన్నాడని చెప్పెను (3 వచనం). క్రైస్తవుల యొక్క గొప్ప ఐక్యతాభావాలను గూర్చి వ్రాయటం లేదా మాట్లాడుట అనునది, ప్రోత్సహించుటయును మరియు విశ్వాసమును కట్టుటవంటిది. అతడు ప్రేమ, విమోచన, మరియు రక్షణ అనే గొప్ప విషయాలపై ప్రతిబింబిస్తూ వాటిని పంచుకొనగలిగినప్పుడు ఎవరైనా ఎందుకు అల్పమైన అబద్ధ బోధకులతో పోట్లాడాలి? యూదాకు యిది అవసరమైన విషయం. క్రీస్తు సందేశము రాజీచేయబడి క్రైస్తవులు అనుభవిస్తున్న "సామన్య రక్షణను" కొల్పోయే అవకాశం ఉందని యూదా అర్థం చేసుకొన్నాడు.

పేతురువలె, యూదా తమ పత్రిక చదువువారు ఆదినుంచి వింటున్న సంగతులు సంపూర్ణమైనవని అర్థం చేసుకోవాలని కోరుకున్నాడు. అపొస్తలుల బోధయందును మరియు ఆత్మచే ప్రేరేపించబడిన ఇతరుల సందేశములలో "పరిశుద్ధులకు ఒక్క సారే అప్పగింపబడిన బోధను" స్వీకరించిరి (3 వచనం; పోల్చు 2 పేతురు 1:3). వారిలో రహస్యముగా "చొరబడిన" ఉపదేశకులు వారికి విశదపరచవలసిన అవసరం లేదు (4 వచనం; 2 పేతురులో 2:1లో పేతురు కూడా రహస్యముగా బోధించుదురు అను సమానమైన మాటను ఉపయోగించెను). అబద్ధ బోధకులు వారికి వారే అటువంటివారని చెప్పుకొందురని మనము ఆశించుట అరుదు. ఆత్మీయతను, ఓర్పును ప్రేమించు దూతలవలె వారు నటించుదురు.

క్రైస్తవులు "అభ్యాస సిద్ధమైన" విషయాలనుండి "బోధను" వేరుచేయ ఉద్దేశించిరి. యేసు అబద్ధ ప్రవక్తలను గూర్చి "వారి ఫలమువలన మీరు వారిని తెలుసుకొందురు" అని చెప్పెను (మత్తయి 7:16). యూదా కూడ అదే విషయాన్ని చెప్పాడు: అబద్ధికులు తమ్మునుతాము చెడు బ్రతుకును బట్టి కనపరచుకొందురు. తన పత్రిక చదువువారి విశ్వాసమునకు భయము కలిగించిన బోధకులను గూర్చి ఈ క్రింది విషయాలను యూదా గమనించాడు: (1) వారు భక్తిహీనులు; (2) దేవుని కృపను కామత్వమునకు మార్చిరి; మరియు (3) మన అద్వితీయ ప్రభువైన యేసుక్రీస్తును త్యజించియున్నారు (4 వచనం). ఏవిధంగానైతే ఒకడు నాలుగు

విడాకులు యిచ్చిన తరువాత వివాహ విషయాలలో సలహాలిచ్చు వానియొద్దకు సలహాకొరకు వెళ్లటం ఎంత కష్టమో, అట్లే దేవుని గూర్చి మాట్లాడుచూ భక్తిహీనమైన జీవితమును జీవించువారిని తీవ్రముగా పరిగణలోనికి తీసుకొనుట కష్టము. అపొక్రిఫాలోని ఒక పుస్తకము, విస్‌డమ్ ఆఫ్ సిరాహ ఈ క్రింది సలహాను అందించెను: “ఒక మనుష్యుడు తన జీవన నడవడిలో తాను తెలివిగలవాడుగా ఉంటే, అతడు మాట్లాడినప్పుడు అతని మంచి ఆలోచనలను నమ్మవచ్చు.”[1] గొప్ప క్రైస్తవ సిద్ధాంతములను జీవితముతో సంబంధములేని నిర్మాణాత్మక సిద్ధాంతాలుగా ఎప్పుడూ అర్థం చేసుకొనవద్దు. పేతురువలె (2 పేతురు 2:4–6), గతములో అవిధేయుల యెడల దేవుని తీర్పును సమీక్షిస్తూ దేవుడు అబద్ధ బోధకులకు తీర్పు తీర్చునను సాక్షమును యూదా కనుగొనెను. అతడు యిచ్చిన రెండు ఉదాహరణలును పేతురు వంటివే – దేవుడు దేవ దూతలను తీర్పుకొరకు బంధించియుంచుట మరియు సొదొమా గొమెఱ్ఱా పట్టణముల నాశనము (6, 7 వచనాలు). ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి వచ్చినప్పుడు దేవుడు చేసిన తీర్పులను, పేతురు ప్రస్తావించిన జలప్రళయమునకు బదులుగా యూదా యిచ్చాడు (5 వచనం). విషయము ఒకటే. మోషే మాటలలో దేవుడు తనను గూర్చి తీర్పు తీర్చు దేవునిగా, “దహించు అగ్నియు రోషముగల దేవుడునైయున్నాడు” (ద్వితీయోపదేశకాండము 4:24) అని తెలుపుచున్నాడు.

సొదొమ, గొమెఱ్ఱా పట్టణముల వ్యభిచారము మరియు పరశరీరులగుటను బట్టి వారు దేవుని తీర్పుకు మాదిరిగా పనిచేసిరి. “పరశరీరులగుట” లేదా “మార్గము తప్పుట” (NIV) అనునది ఆదికాండము 19వ అధ్యాయములో నమోదు చేయబడిన స్వలింగ సంపర్కమును సూచించుచున్నది. “నిత్యాగ్ని దండనను” అనుభవించిన సొదొమ గొమెఱ్ఱాలు, దృష్టాంతముగా ప్రదర్శించబడెనని యూదా చేసిన హెచ్చరికలు (7 వచనం) నేడు విచ్చలవిడిగా లైంగిక సొంత కోరికలను తీర్చుకొను లేక వాటిని సమర్థించువారిని ప్రతిబింబించుచున్నాయి. ఆ పట్టణములకు తీర్పు తీర్చిన దేవుడు మనకును తీర్పు తీర్చును.

### భక్తిహీనుల దురహంకారముపట్ల దేవుని ఉగ్రత (8–16 వచనాలు)

యేసు కాలమునాటి పరిసయ్యులు వారి సంకుచిత హృదయ దురహంకారమును బట్టి ఎరుకైనవారు. పరిసయ్యుల దురహంకారము సాధారణముగా గుర్తించబడేది, కానీ వారి వారి విపరీతమైన కపట దురహంకారము విశాల హృదయము గల సహనము పేరిట ముందుకు వెళ్ళుచున్నది. యూదా ఎదుర్కొన్న ఉపదేశకులు యిటువంటివారైయున్నట్టు కనిపిస్తుంది. వారు “భక్తిహీనులై మన దేవుని కృపను కామాతురత్వమునకు” మార్చిరి (4 వచనం), “శరీరమును అపవిత్రపరచుకొనుచు” (8 వచనం), మరియు వారు “తమ దురాశలచొప్పున నడిచిరి” (16 వచనం). వారు గర్విష్టులై తమ శరీరానుసారముగా నడుచుకొను హక్కును తప్పు పట్టు లేదా ప్రశ్నించు పరలోక సంబంధమైన లేదా భూసంబంధమైన అధికారమును వారు తృణీకరించిరి. విశాల హృదయులు గల సహింపు పేరుతో నైతికంగా శ్రేష్ఠమైన జీవనశైలిని కలిగిన ఏ సంఘమునైనా వారు దోచుకోగలరు.

ప్రధాన దూత మిఖాయేలు మోషే శరీరమును గూర్చి అపవాదితో తర్కించుటకు తీసుకొనని విశేషాధికారమును (9 వచనం) అబద్ధ బోధకులు తీసుకొన్నారని యూదా చెప్పెను. బైబిలులో అనేక సార్లు దేవదూతలు ప్రత్యక్షమైనప్పటికి, మిఖాయేలు మరియు

గాబ్రియేలు అను పేర్లుగల ఇద్దరిని మాత్రమే మనమెరుగుదుము. మిఖాయేలు దానియేలు గ్రంథములో మూడుసార్లు జ్ఞాపకం చేయబడెను (10:13, 21; 12:1) మరియు ప్రకటనలో (12:7) ఒకసారి.

యూదా అబద్ధ ప్రవక్తలను గూర్చి ఏమి చెప్పుచున్నాడో అర్థం చేసుకొనుటలో ఇబ్బంది లేదు కానీ, ఆయన దృష్టాంతము వేరొక విషయమైయుంది. మోషే శరీరమును గూర్చి మిఖాయేలు అపవాదితో తర్కించినట్టు ఏ బైబిల్ రికార్డు చెప్పుట లేదు. వేర్వేరు ప్రాచీన గ్రంథకర్తలు ఈ సంఘటనను వివరించిన "మోషే ఊహలు" అనే రచనను సూచించారు. ఈ సంఘటను వర్ణించిన ప్రాచీన రచనలలోని కొన్ని భాగాలు మాత్రమే ఆధునిక కాలానికి ఉన్నాయి, కానీ యూదా సమాచారానికి ఇదే ఆధారమైయుండవచ్చునని కనిపిస్తుంది. తరువాత 14 మరియు 15 వచనాలలో హనోకు పుస్తకము అనే వేరొక రచననుండి విషయాలను ఎత్తి చూపెను. అది, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనల మధ్యకాలంలో వ్రాయబడింది. బైబిలేతర పుస్తకాలనుండి యూదా ఉల్లేఖించుట కొన్ని సమస్యలకు తావిచ్చినది. ఆయన వాటిని ప్రేరేపించబడిన పుస్తకాలని పరిగణలోనికి తీసుకున్నాడా? మిఖాయేలు మరియు అపవాది మధ్య మోషే శరీరం విషయముపై జగడము నిజముగా జరిగిందా? ఆదికాండము 5:21-24లోని హనోకు కొన్ని ప్రతిపాదనలను చేశాడని యూదా ఆరోపించిన వాటిని అతడు నిజంగా చేశాడా? క్రైస్తవ్యము యొక్క ప్రారంభ శతాబ్దము నుండి ఈ ప్రశ్నలకు జవాబు కనుగొనుటకు బైబిల్ పండితులు తికమక పడ్డారు.

పౌలు అన్యుల కవులను ప్రస్తావించిన విధంగానే (అపొస్తలుల కార్యములు 17:28; తీతుకు 1:12) యూదా మరియు పౌలు (2 తిమోతి 3:8 చూడు) బైబిలేతర యూదుల రచనలనుండి ఉదాహరించారని కొంతమంది పండితులు చెప్పారు. పేతురు లేదా యూదా ఉల్లేఖించిన రచనలను ఆమోదించలేదని వాదించారు. యేసు ఉపమానాలను ఉపయోగించినట్టు లేదా ఆధునిక సువార్తికులు భారత దేశ ఆచారాలను ఉపయోగించినట్టు; యూదా తన పత్రిక చదువువారికి తాను బోధించాలనుకున్న వాటిని వివరించుతూ వారికి తెలిసిన ప్రతులను ప్రస్తావించారు.

కొందరు యిలాంటి ఆలోచనా సరళిని వ్యతిరేకించిరి. దైవావేశమువలన కలిగిన లేఖనములలోని వాక్యములను మరియు సంఘటనలను దాఖలు చేసినట్టుగానే, హనోకు గ్రంథములోని మాటలను మరియు మోషే శరీరమును గూర్చిన వాదనను యూదా దాఖలు చేసాడు అని వారు సూచించారు. యూదా సమాచారమును ఏ ప్రాచీన రచననుండి సేకరించినా, అతడు దాఖలు చేసినవి అలాగే జరిగినవని వాదించిరి.

యూదా దైవప్రేరేపితము కాని పుస్తకములను ఉల్లేఖించుటను గూర్చి మనము పెనుగులాడుచున్న తరుణంలో, యూదా చెప్పుచున్న ముఖ్య విషయం యొక్క కేంద్ర బిందువుపై మనము దృష్టిని కోల్పోకుండా జాగ్రత్త పడాలి. దేవదూతలు సహితము చూపలేనంత ధైర్యమును (అధికారమును ఎదిరించుటలో) అబద్ధ బోధకులు చూపించిరి. వారి దురహంకారమును బట్టి దైవప్రేరణ గల మనుష్యులు కూడ వారికి బోధించలేకపోయిరి. యూదా వారిని పాత నిబంధన గ్రంథములో దేవుని అధికారముపై తిరుగుబాటు చేసిన అప్రఖ్యాతి గాంచిన తిరుగుబాటుదారులతో పోల్చెను. కయీనువలె (ఆదికాండము 4:1-12) వారు దేవుని కోపమునకు తిరుగుబాటుతో ప్రతిస్పందించిరి, బిలామువలె

(సంఖ్యాకాండము 22), సందేశమును అమ్మకమునకు బెట్టిన బోధకులు; మరియు కోరహువలె (సంఖ్యాకాండము 16), వారికి శిక్ష తప్పనిది.

అబద్ధ బోధకులను గూర్చిన రంగులమయమైన వర్ణన ఈ విధంగా ఉంటుంది, "వీరు నిర్భయముగా మీతో సుభోజనము చేయుచు, తమ్మును తాము నిర్భయముగా పోషించుకొనుచు మీ ప్రేమ విందులలో దొంగ మెట్టులుగా ఉన్నారు" (12 వచనం). బహుశ వారు, కొంత మంది కొరింథీ క్రైస్తవుల వలె, ప్రభువు బల్లను, అన్నపానముగాను, ప్రేమ విందుగాను, స్వప్రయోజనం కొరకైన అతి లాలసత్వ సమయంగా మార్చిరి. వారు వాగ్దానము చేసిరి కానీ ఎన్నడును నీతిఫలములను కాచినవారు కారు. నిర్జలమైన మేఘములువలె, గాలిచే అటు ఇటు కొట్టుకొని పోవు అస్థిరమైన మనుష్యులు. ఫలములులేని ఆకు రాలు కాలము చెట్టు వలె, జీవములేనివారు, రెండు మారులు చచ్చిరి. సముద్రము యొక్క ప్రచండమైన అలలుగాను; మార్గము తప్పి తిరుగు చుక్కలుగా ఉన్నారు. వారి కొరకు గాఢాంధకారము నిరంతరము భద్రము చేయబడియున్నది (12, 13 వచనాలు).

హనోకు పుస్తకము దీర్ఘకాలిక రచన, క్రీస్తు జననానికి పూర్వము సుమారు 200 సంవత్సరాల క్రితం అనేక మందిచే వ్రాయబడినది. పూర్తిగా ఎతియోఫియా భాషలలోనే అవి భద్రము చేయబడినవి. కానీ మూడవ భాగము, యూదా ఉదహరించిన 14 మరియు 15 వచనాలు కలిసి గ్రీకు భాషనందు మిగిలియున్న శేష భాగముగా ఉంది. హనోకు పుస్తకము యూదాకు ఎంతో ముఖ్యమైనది, ఎందుకంటే దానిలోని మాటలు భక్తిహీనులపై దేవుని తీర్పును స్పష్టం చేసాయి. ఆ మాటలు యూదా 5నుండి 7వ వచనము వరకు చెప్పిన మాటలను బలపరిచాయి. దేవుడు మానవున్ని జీవించమని ఆదేశించిన మార్గమును వ్యతిరేకించిన భక్తిహీనులైన పాపులు, తనకు విరోధముగా చెప్పిన కఠినమైన మాటలన్నింటిని గూర్చియు వారికి తీర్పుతీర్చుటకు ప్రభువు తన "వేవేల పరిశుద్ధుల పరివారముతో వచ్చును."

16వ వచనములో రచయిత అబద్ధ బోధకులను మూడు ఆసక్తికరమైన వాక్య భాగములచే వర్ణించాడు: (1) వారు సణుగువారును మరియు తప్పులెంచువారును; (2) వారు తమ దురాశలచొప్పున నడుచుచూ; (3) లాభము నిమిత్తము మనుష్యులను కొనియాడుచూ సంఘములు ఎట్లు నాశనమగుచున్నవి అనుదానికి ఒక బ్లూ ప్రింట్ (నమూనా)ను యూదా వేసియున్నాడు. పరలోకము యొక్క యిటు వైపున, మనము సంపూర్ణమైన సంఘమును కనుగొనలేము. ఎందుకంటే, ఎల్లప్పుడు ఫిర్యాదు చేయడానికి ఏదో ఒకటి ఉంటుంది. తప్పులను ఎంచువాడు తీర్పునందు ప్రతి తప్పిదమును మరియు ఉపేక్షించిన ప్రతి విషయమును గమనించును. సహోదరునికి విరోధముగా సహోదరుని తప్పుమోపుచూ అతడు ఇతరులను జాబితాలలో చేర్చును. యూదా చిత్రీకరించిన అబద్ధ బోధకులు తప్పులను వెదుకువారు.

దానికంటే మరి ఎక్కువగా, వారు ఆశించినదానిని చేయుటకు పూర్తిగా సమర్పించుకొన్నవారు. తప్పులను వెదుకుట ద్వారా, ఫిర్యాదు చేయుట ద్వారా ఒకడు తన లోపములను చూడకుండునట్టు తన ఆసక్తిని మళ్ళించగలడు. అబద్ధ బోధకులు తమ శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు తమ్మును తాము సమర్పించుకొనిరి, కానీ వారు క్రైస్తవులను వెర్రివారిగా చేయుటకు తమ జీవనశైలిని దాచినట్టుగా కనిపించెదరు. వారిని గూర్చి వారు డంబములు పలికి, మనుష్యులను కొనియాడుదురు. వారు చాలా విజయవంతముగా, చమత్కారముగా సంచరించుచూ అనేకులను విజయవంతముగా తమ అనుచరులుగా

చేసుకొందురు. ఈ అబద్ధ బోధకులు ఎలాంటి వారో తన పత్రిక చదువువారు చూడాలని యూదా కోరుకొనెను.

### దేవుని ప్రజలకొరకు ఆయన ప్రేమ (17-23 వచనాలు)

పేతురు వలె యూదా తన పత్రిక చదువువారికి పూర్వమునుండి వారు విన్న సంగతులను జ్ఞాపకం చేయాలనుకొనెను (17 వచనం). బోధించుటలో పునరావృత్తి చేయడమనునది విలువైనది. ఒక విషయమును తెలుసుకొనుట వలన మనము దానిని అభ్యసిస్తాము అనే గ్యారెంటీని ఇవ్వదు. సంఖ్యతో తనను లెక్కించు కొనకయే యూదా అపొస్తలులు ముందుగా చెప్పిన సంగతులను గుర్తుంచుకొనవలెనని ఈ క్రైస్తవులను అర్థించెను. 18వ వచనము యొక్క మాటలు 2 పేతురు 3:3 ప్రతిధ్వనించునట్టున్నది. కపటముచే తమకు నచ్చినట్టు, దురహంకార మార్గాలలో అబద్ధ బోధకులు క్రైస్తవులను విడదీసిరి. వారు మృగమువంటి సహజ కోరికలను అనుసరించిరని యూదా వారిని నమ్మించెను. తమ్మును తాము ఆత్మీయులుగా చెప్పుకొనుచూ, ఆత్మలేని వారైయున్నారు (19 వచనం).

యూదా ఉద్దేశించిన సంఘాలు అనుభవిస్తున్న అల్లరికి విరుగుడు ఏమిటి? యూదా ఈ ప్రశ్నలకు జవాబును ఒక క్రమమైన విధాయకమైన వాటితో (తప్పని సరిగా చేయవలసినవి) యిచ్చెను: (1) మిమ్మును మీరు విశ్వాసము మీద కట్టుకొనుడి (20 వచనం). ప్రతి క్రైస్తవుడు తన సొంత ఆత్మీయ శ్రేయస్సు కొరకు తప్పక బాధ్యతను అంగీకరించవలెను. దేవుడు వనరులను (కావలసిన సాధన సామాగ్రిలను) సమకూర్చును, తాను ఆత్మీయంగా ఎదుగుటకు దేవుడిచ్చిన దానిని ఖచ్చితంగా ఉపయోగించవలెను. (2) మీరు దేవుని ప్రేమయందు నిలిచియుండుడి (21 వచనం). ఒక విధంగా తన ప్రజల కొరకై అవరించియున్న ప్రేమను తప్పించుకొనలేరు. క్రీస్తునందు బయలుపరచబడిన దేవుని ప్రేమతో కూడిన దీవెనలు స్వతంత్రించుకొనుటకు క్రైస్తవులు విశ్వాసులుగా నిలిచియుండాలని యూదా క్రైస్తవులను అర్థించెను. (3) ప్రభువు యొక్క కనికరము కొరకు కనిపెట్టుకొనుడి (21 వచనం). ప్రభువు తిరిగి వచ్చును, విశ్వాసులను నిత్యజీవమునకు నడిపించునని యూదా చెప్పెను. (4) సందేహపడువారి మీద కనికరము చూపుడి (22 వచనం). కొందరు విశ్వాసములో బలహీనులై ఉందురు, మరియు ప్రోత్సాహము అవసరమైయున్నది. (5) అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి (23 వచనం). అబద్ధ బోధకులు కొందరిని అవతలికి నడిపించెదరు. మీరు రక్షించగలవారిని రక్షించుడి. (6) భయముతో కూడిన కనికరమును చూపుడి (23 వచనం). తీర్పును తిరస్కరించు బలహీనులను మరియు తరచుగా ప్రోత్సాహము యొక్క అవసరముగలవారిని మరి దృఢముగా శత్రవు యొక్క ప్రాంగణములోనే భద్రపరచును. పాపులను అసహ్యించుకొనకుడి. వారిని రక్షించుడి.

### ముగింపు

యూదా తన పత్రికను క్రొత్త నిబంధన యొక్క అందమైన దైవస్తోత్రముతో ముగించెను. యూదా తనకు పరిచయమున్న సంఘాలను ఇబ్బంది పెట్టుచున్న అబద్ధ బోధకుల కుయుక్తులను మరియు వారివలన కలుగు ప్రమాదమును తన పత్రిక చదువు వారియెదుట ఉంచెను. ఈ కుట్ర చేయు మనుష్యులు కపటముచే సంఘములోనికి ప్రవేశించి, క్రైస్తవులకు విభజనను

మరియు కష్టమును కలిగించిరి. అపొస్తలుల ద్వారా విన్న వాస్తవ సందేశానికి తమ్మును తాము అప్పగించుకొని బలవంతులైయుండ వలెనని యూదా ఈ క్రైస్తవులను అర్థించెను. ఈ క్రింది మాటలతో యూదా తన పత్రికను ముగించెను: "తొట్రిల్లకుండ మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగా నిలువ బెట్టుటకును, శక్తిగల మన రక్షకుడైన అద్వితీయ దేవునికి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా, మహిమయు మాహాత్మ్యమును ఆధిపత్యమును అధికారమును యుగములకు పూర్వమును ఇప్పుడును సర్వయుగములును కలుగును గాక. ఆమేన్" (24, 25 వచనాలు).

---

సూచన

[1]*The Wisdom of Sirach* 37:22.